క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.50వేల విరాళం


విరాళం అందిస్తున్న దాత


శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యానదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఇందిర మంగళవారం రూ.50వేలను విరాళంగా అందజేశారు. దాతకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి తీర్థప్రసాదాలు అందించారు.

ముక్కంటికి నాగపడగల బహూకరణ


నాగపడగలను అందిస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామివారికి మంగళవారం విజయవాడకు చెందిన పల్లార రాజు రాగిరేకుతో బంగారు తాపడం చేసిన రూ.1.22లక్షల విలువైన రెండు నాగపడగలను బహూకరించారు. అలాగే ద్రాక్షారామానికిచెందిన పూర్ణచంద్రరావు సైతం రూ.1.22లక్షలు విలువైన నాగపడగలను వితరణ చేశారు. దాతలకు ఈఓ బాపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు


మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజశేఖర్

నారాయణవనం: వ్యసనాలకు, దురలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ యువత మత్తు, మాదకద్రవ్యాలకు, గంజాయికి అలవాటు పడి జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి ఎన్నో ఆశలతో కళాశాలకు పంపిస్తున్నారని, మంచి నడవడికతో బాగా చదువుకుని బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు. సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధనరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అమ్మవారికి ముక్కుపుడక వితరణ


ముక్కుపుడక అందిస్తున్న నాగరత్న

నారాయణవనం: మండలంలోని సముదాయంలో టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయంలో మూలమూర్తికి బంగారు ముక్కుపుడకను స్థానిక ఆలయాల డిప్యూటీ ఈఓ నాగరత్న బహూకరించారు. అమ్మవారి వార్షిక జాతర సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయ అర్చకులకు నాగరత్న ముక్కుపుడక అందజేశారు. ఆలయ అధికారి నాగరాజు మాట్లాడుతూ సుమారు రూ.79 వేల విలువైన రాళ్ల ముక్కుపుడకను డిప్యూటీ ఈఓ నాగరత్న బహూకరించారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ


భూమి పూజలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. బృందమ్మకాలనీలో రూ.16లక్షలు, ప్రాజెక్టు వీధిలో రూ.46లక్షలతో డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి పవిత్రోత్సవాలకు మంగళవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉత్సవాలను వేడుకగా జరిపించనున్నారు.


అంకురార్పణ నిర్వహిస్తున్న అర్చకులు

విభిన్నప్రతిభావంతులకు పండ్లు, స్నాక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం,



సత్యవేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నూకతోటి రాజేష్



మది నిండా.. మహానేత

- మరువలేని సేవా శిఖరం
- చెరగని సంక్షేమ సంతకం
- సుపరిపాలన ఆదర్శనీయం
- వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించిన ప్రజానీకం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శ్రీకాళహస్తి.. సత్యవేడు నియోజకవర్గాల్లో వాడవాడలా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు అన్నదానం చేసి మహానేతకు అంజలి ఘటించారు. రైతుబాంధవుడి సంక్షేమ సుపరిపాలను స్మరించుకుని జోహార్లర్పించారు. ప్రజారోగ్య రక్షకుడికి దార్శనికతను వేనోళ్ల కొనియాడారు. విద్యార్థుల ఉన్నత భవితకు బాటలు వేసిన మహనీయుని ముందుచూపును కీర్తించారు.

శ్రీకాళహస్తి/రేణిగుంట/ఏర్పేడు/సత్యవేడు/నాగలాపురం/నారాయణవనం/బుచ్చినాయుడుకండ్రిగ/కేవీబీపురం/వరదయ్యపాళెం: పేదల గుండె చప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు కొనియాడారు. వైఎస్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ క్రమంలోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

శ్రీకాళహస్తిలో..

వైఎస్సార్ సర్కిల్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. పూలమాల వేసి అంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు ముక్కంటి ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. వైఎస్ సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, నేతలు యశ్వంత్ రెడ్డి, కొత్తపాటి శ్రీనివాసులు, షేక్ సిరాజ్‌బాషా, శ్రీవారి సురేష్, కంఠా ఉదయ్ కుమార్, పఠాన్ ఫరీద్, సాధన మున్నా రాయల్, మొగరాల గణేష్, షేక్ జిలానీ బాషా, భాస్కర్ ముదిరాజ్, ఆర్కాడ్ ముత్తు , పూడి రవికుమార్, లీఆ కుమార్, పుట్టం రాజా ముదిరాజ్, షేక్ అస్లాం , షఫీ, ఫజల్, గఫూర్, షబ్బీర్ ,కోగిల సుబ్రమణ్యం నాయుడు, మేస్త్రి బ్రహ్మయ్య, బాల్ శెట్టి విజయ్ శేఖర్, షఫీ, రామ్మూర్తి, పులి రామచంద్ర, ఆవులపాటి శ్రీనివాసులు, ఆర్కాడ్ శేఖర్, వల్లం గోపి, వేలూరు రమేష్, ఆరిఫ్, మధు రెడ్డి, జయ కష్ణ, చింతామణి, మునికష్టారెడ్డి, ఆర్కాడ్ శంకర్, పెరుమాళ్ చౌదరి, కంచి గురవయ్య, గణేష్, గంగాధరం, గోపాల్ యాదవ్, జీవీకే రెడ్డి, పసల సుమతి, సునీతాసింగ్, సాగర్ బీ, షర్మిలా ఠాగూర్, భారతి, మణి నాయుడు, కన్నలి భాస్కర్ రెడ్డి, గెరటారెడ్డి, అంకయ్య, పెరుమాళ్ రెడ్డి, సుబ్రమణ్యం, జగదీశ్వర్ రెడ్డి, నాగేంద్ర, కృష్ణమూర్తి, కన్నలి సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంటలో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రేణిగుంటలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు సిద్దా గుంట సుధాకర్ రెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు సంధ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, యువజన నేత పురుషోత్తం రెడ్డి, నేతలు శ్రీధర్ రెడ్డి,జువ్వల దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అక్షయ క్షేత్రంలో విభిన్నప్రతిభావంతులకు పండ్లు,స్నాక్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగేశం ,మునిశేఖర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నేతలు రఫీ ఉల్లా, అబ్దుల్ ఖదీర్, కో–ఆప్షన్ సభ్యులు హాసన్ సాహెబ్, శంకర్ రెడ్డి, ప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు ఆనందరావు, గంగయ్య, గుణశేఖర్ పాల్గొన్నారు.

ఏర్పేడులో..

వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ జమల్ల శ్రీనివాసులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైస్ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జున రెడ్డి, జనార్ధన్ యాదవ్, సర్పంచులు గంగాధరం, జయముని, రాజేశ్వరి, మునిరామయ్య, మోహన్ రెడ్డి, నేతలు మునిరత్నం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మునిరెడ్డి, పెంచల్ రెడ్డి, గోవర్ధన్, హరిదాసు, ఐతేపల్లి గురునాథం, చెంగల్రాయులు, ప్రభు, చెంచయ్య యాదవ్, కేశవులు, జల్లి ప్రసాద్, అక్కుపల్లి మధుయాదవ్, తాళ్లపాక కష్టా రెడ్డి, వినోద్, కుమార్, రాజేంద్ర, నాగమణి, అక్కుపల్లి రవి కుమార్ పాల్గొన్నారు. అలాగే మర్రిమందలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మస్తాన్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సుధీర్, వైస్ ప్రెసిడెంట్ మణి, తిరుపాల్, గోపి పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఎండీ పుత్తూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ కందాటి మోహనప్రియ, చంద్రశేఖర్ రెడ్డి, సంజీవ రెడ్డి, మోహన రామి రెడ్డి, బాలాజీ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాత వీరాపురంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నం రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.. కొత్తవీరపురంలో మాజీ సర్పంచ్ ప్రభు, వర్మ పాల్గొన్నారు.

నాగలాపురంలో

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సుపరిపాలనను ప్రజలు మరువలేరని, పేదల సంక్షేమమే పరమావధిగా పథకాలు అందించారని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ కొనియాడారు. మంగళవారం పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, చలపతి రాజు, సర్పంచ్ చిన్నదొరై సుధా, జడ్పీటీసీ సభ్యుడు మహేష్ రెడ్డి, ఎంపీపీ శ్యామ్, వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఉదయ్, రమేష్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి, సూరిబాబు, వాసు సుబ్రమణ్యం, త్యాగరాజన్, మోహన్ రెడ్డి, బాబు నాయుడు పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పార్టీ పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ, మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కేవీ నిరంజన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్లు ఏవీఎం బాలాజీ రెడ్డి, ఏవీఎం మునిశేఖర్ రెడ్డి, సర్పంచ్ రమేష్, మహిళా నేత మస్తానీ పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కొణతనేని మణినాయుడు, స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి ఉగ్గుమూడి గురునాథం, నేతలు జొన్నల గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, బాబురెడ్డి, అజయ్ రెడ్డి, గురవయ్య, ప్రసాద్‌పాల్, సముద్రాల అశోక్, జయచంద్రనాయుడు, వెంకటేశ్వర్లు, నాగూర్, అమరలింగయ్య, కిరణ్‌యాదవ్, దేవదాసురెడ్డి, పెంచలయ్య, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నారాయణవనంలో..

వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, నేతలు బీరేంద్రవర్మ, భానుప్రకాష్‌రెడ్డి, అన్నాదొరై, కిరణ్, కేజీ రవి, రాజారెడ్డి, గురుస్వామి, సుబ్రమణ్యంయాదవ్, హేమచంద్రారెడ్డి, దొరైరాజ్, పీజీ బాబు, తిరువేంగడం, వైస్ ఎంపీపీ శివశంకర్, ఎంపీటీసీ సభ్యులు రవి, పొన్నుస్వామి, శంకరయ్య, సర్పంచ్‌లు సాయిరవి, తుంబూరు నాగూరు, సుబ్రమణ్యంరెడ్డి, తిరువట్యం నాగూరు, గుణశేఖర్, మురళి, బాలాజీ పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

స్థానిక పంచాయతీ కార్యాలయ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ పద్మప్రియ, జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, సింగిల్‌విండో మాజీ చైర్మన్ హరిబాబురెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, నాగూర్ భాయ్, సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి నాని రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి శోభన్ యాదవ్, నియోజకవర్గ అనుబంధ విభాగాల నేతలు, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాళహస్తిలో..


కేవీబీపురంలో..


వరదయ్యపాళెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు


ఏర్పేడులో..


పిచ్చాటూరులో..


బుచ్చినాయుడుకండ్రిగలో..


మర్రిమందలో..


నారాయణవనంలో..


బుచ్చినాయుడుకండ్రిగలో అన్నదానం

ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు సురక్షితం


మాట్లాడుతున్న వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి

బుచ్చినాయుడుకండ్రిగ: గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు జరిగేటట్లు చూడాలని వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆస్పత్రిలో ఆశా కార్యకర్తల సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త మండలంలోని ప్రతి గ్రామంలో గర్భిణులను 12 వారాలలోపు నమోదు చేసుకుని వారికి ధనుర్వాతపు ఇంజెక్షన్లు, ఐరన్, క్యాల్షియం మాత్రలు, అంగన్‌వాడీలలో ఇచ్చే పోషక ఆహారాన్ని సకాలంలో అందజేయాలని తెలిపారు. ప్రతి నెల 9, 10 తేదీల్లో గర్భిణులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చి వారికి వివిధ రకాల పరీక్షలు, సలహాలు, మందులను ఇప్పించాల్సిన బాధ్యత మీదేనన్నారు. మాతాశిశు మరణాలు జరగకుండా కాపాడడం చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్లు సకాలంలో ఇప్పించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఐరన్ మాత్రలు ఇప్పించడం, ఇతర ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అవగాహన కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా చూడడం, దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటేశులు, నోడల్ అధికారి జ్యోతి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

ఆవిష్కరణాంధ్రపై అవగాహన


మాట్లాడుతున్న అధ్యాపకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎస్పీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆవిష్కరణాంధ్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ నాగరాజనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ఒక ఆవిష్కర్త వెలుగులోకి రావాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ నరసింహవర్మ, అధ్యాపకుడు బాపనయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సత్కారం


పోలీసులను సత్కరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుపతి క్రైమ్ : జిల్లాలో ఉద్యోగ విరమణ పొందిన ఐదుగురు పోలీసులను మంగళవారం తిరుపతి పోలీస్ అతిథిగృహంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఘనంగా సత్కరించారు. తిరుపతి రూరల్ ఎస్‌ఐ మూర్తి, పుత్తూరు ఏఎస్‌ఐ డీబీ రాజు, ఏఆర్ ఎస్‌ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, వెస్ట్ కానిస్టేబుల్ నిర్మల సేవలను కొనియాడారు. సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని, ఎలాంటి అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. అందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వెల్లడించారు.

నేడు ఎల్లమ్మ ఆలయంలో వేలంపాట

చంద్రగిరి: మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి సంబంధించిన ఆదాయ వనరులకు బుధవారం ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ మమత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూజా సామగ్రి విక్రయం, తలనీలాలు, అమ్మవారికి సమర్పించే వస్త్రాలు, కొబ్బరి చిప్పల సేకరణ కోసం వేలం పాటను చేపడుతున్నట్లు వెల్లడించారు.

సిరులతల్లి సేవలో కేంద్ర అధికారి


ఆలయం వెలుపల ఎంఎస్ బిట్టా

చంద్రగిరి: తిరుచానూరు పద్మావతీదేవిని మంగళవారం ఆల్ ఇండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ ఎంఎస్ బిట్టా సేవించుకున్నారు. ఆయనకు ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.


వినాయకుని సేవలో ఆకర్ష్‌రెడ్డి, అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవనాయుడు తదితరులు

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొండమిట్టలో భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వర హోమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత ఉత్తరాజి శరవణకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ముక్కంటి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, నేతలు మున్నా రాయల్, కంటా ఉదయ్‌కుమార్, శ్రీవారి సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్ చౌదరి, బాల గౌడ్, బాలు, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని మంగళవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో సేవించుకున్నారు. వీరిలో కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిశంకర్ వి మీనన్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తికేయ, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఉన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వదించి జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందించారు.



ఆలయం వద్ద ఐఏఎస్ అధికారులు, జస్టిస్ హరిశంకర్ వి మీనన్